క్లుప్తంగా

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ప్రజాసంఘాల సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు

ఉంగుటూరు: నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కై కరంలో ప్రజా సంఘాల కార్యాలయం వద్ద భారీ వర్షాలు – పంట నష్టాలపై సమావేశం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలో అనేక ప్రాంతాల్లో పంటలు ముంపునకు గురై రైతులు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. వరి, మెక్కజొన్న, పత్తి, మిర్చి, కూరగాయలు, మినుము, పెసర పంటలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. నిబంధనలు సవరించి, ఈక్రాప్‌తో నిమిత్తం లేకుండా పంట నష్టాలను నమోదుచేయాలని, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా చెల్లించాలని శ్రీనివాసరావు కోరారు. సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గుత్తికొండ కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరావు పాల్గొన్నారు.

దాతల సేవలు అభినందనీయం



దివ్యాంగులకు నిత్యావసరాలను అందిస్తున్న ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

భీమడోలు: దివ్యాంగులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గుండుగొలనులోని శ్రీవిఘ్నేశ్వర దివ్యాంగుల సమితిలోని దివ్యాంగులకు సోమవారం లక్ష్మీనారాయణ ఫౌండేషన్, దాతల ఆధ్వర్యంలో బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ అన్ని రంగాల్లో దివ్యాంగులు రాణిస్తున్నారని, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరూ తన వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. అనంతరం గ్రామంలోని పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శిరిబత్తిన కొండబాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు వగ్వాల భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ కాళీ బాబు, ప్రత్తి మదన్, దివ్యాంగ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతుల పరిశీలన

భీమడోలు: భీమడోలు జంక్షన్ నుంచి రైల్వే గేటు రోడ్డులో జరుగుతున్న మరమ్మతు పనులను సోమవారం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పరిశీలించారు. అనంతరం భీమడోలు డంపింగ్ యాడ్ వద్ద జరిగిన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులను ఆయన సత్కరించారు. సత్యం ఫౌండేషన్ అధినేత విజయసారధి ఆర్థిక సాయంతో పారిశుధ్య కార్మికులకు రైన్‌కోట్స్, క్యాప్, గ్లౌజస్‌లను అందించారు. నియోజకవర్గ నాయకులు వట్టి పవన్, మాజీ సొసైటీ అధ్యక్షుడు గన్ని గోపాలరావు, మండల నాయకులు ప్రత్తి మదన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి ఆద్యుడు మహానేత వైఎస్సార్

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- వైఎస్ విగ్రహాలకు పూలమలలు వేసి నివాళులు

గణపవరం: రాష్ట్ర చరిత్రలో సంక్షేమ పథకాల అమలుకు ఆద్యుడు మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. సోమవారం మహానేత వైఎస్సార్ వర్ధంతిని వాడవాడలా నిర్వహించారు. గణపవరం మండలం వెంకట్రాజపురంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలనే మార్చివేశాయన్నారు. రాష్ట్ర చరిత్ర ఉన్నంతకాలం వైఎస్సార్ పేరు ప్రజల్లో ఉంటుందన్నారు. ఈసందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ మల్లంపల్లి సురేష్, వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు.



గణపవరం: వెంకట్రాజపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



ఉంగుటూరు: చేబ్రోలు వైఎస్సార్ కాలనీ వద్ద వైఎస్సార్ వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం



ఉంగుటూరు: కైకరంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

వాడవాడలా వైఎస్సార్‌కు నివాళులు

గణపవరం మండల వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపవరంలోని చినరామచంద్రపురం, సరిపల్లె, వల్లూరు, గోపవరం, వాకపల్లి, పిప్పర, మొయ్యేరు, కొండేపాడు, కోమర్రు, చిలకంపాడు కాశిపాడు తదితర గ్రామాలలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

వైఎస్సార్ అడుగుజాడల్లో నడవాలి

ఉంగుటూరు: పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని ఆదర్శంగా తీసుకుని, ఆయన అడుగుజాడల్లో నేటితరం నేతలు పయనించాలని పలువురు వైఎస్సార్ సీపీ నేతలు పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతిని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. చేబ్రోలు వైఎస్సార్ కాలనీలో మహానేత విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేబ్రోలు గ్రామంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, మాజీసర్పంచి కరణం బుజ్జి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ గ్రామ అధ్యక్షుడు ముత్తా బుజ్జి, జహంగీర్, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. కై కరంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నాయకులు పుప్పాలగోపి, కొరిపల్లి శ్రీను, ఉపసర్పంచి మట్ట మురళీ, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. వెంకటకృష్ణాపురంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



నిడమర్రు: బువ్వనపల్లిలో వైఎస్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, సంకు సత్యకుమార్, పార్టీ నేతలు



నిడమర్రు: పెదనింద్రకొలనులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ కోడే కాశి, వైఎస్సార్ సీపీ శ్రేణులు

వైఎస్సార్‌కు ఘన నివాళి

నిడమర్రు: ప్రజాసంక్షేమానికి స్ఫూర్తిదాతగా ఉమ్మడి ఏపీ ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నారని ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. బువ్వనపల్లిలో వైఎ స్సార్ విగ్రహానికి ఎంపీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, పార్టీశ్రేణులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, గ్రామపార్టీ అధ్యక్షుడు సంకు శ్రీనివాసరావు, సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, జాలాది రవి, అల్లుమోలు గంగరాజు, సత్తి వెంకట రెడ్డి, రుద్రారాజు సుబ్రహ్మణ్యంరాజు, కన్నాజి రామకృష్ణ, గున్నం శివ, మారిశెట్టి వెంకట్, సంకు శ్రీను తదితరులున్నారు.

పెదనింద్రకొలనులో

పెదనింద్రకొలను గ్రామంలో జెడ్పీటీసీ కోడే కాశి ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, పెట్టుబడులు ఇలా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రిగా వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. అనంతరం పూలమాలలతో వైఎస్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, వైస్ ఎంపీపీ బండిరమణ విస్సాకు, మాజీ సొసైటీ అధ్యక్షుడు చినిమల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వేగేశ్న వెంకట సుబ్బరాజు, పుప్పాల సుబ్బారావు, మాదాసు చినసుబ్బారావు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు అల్లాడి అబ్బులు, పెట్ల శేషారావు, నత్తా బ్రహ్మయ్య, విప్పర్తి మధు, తుమ్మూరి శ్రీను, గుర్రాల ఆంజనేయులు తదితరులున్నారు.



భీమడోలు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవాని, సర్పంచ్ పాము సునీత, పార్టీ శ్రేణులు



భీమడోలు: అర్జావారిగూడెంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్

భీమడోలు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. భీమడోలు, అర్జావారిగూడెం, లింగంపాడు, పూళ్ల, గుండుగొలను, కురెళ్లగూడెం, అంబర్‌పేట, ఎంఎం పురం గ్రామాల్లో సోమవారం వైఎస్సార్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమడోలు, అర్జావారిగూడెం, లింగంపాడు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగలతో పాటు నాయకులు వైఎస్సార్‌కు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, జిల్లా నాయకులు పసుపులేటి సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ద్వారకాతిరుమల దేవస్థానం మాజీ సభ్యుడు చిలుకూరి సత్యనారాయణరాజు, ఎంపీటీసీలు ఇంజేటి జూనియర్, ఆల్తి గోపి, గొండు కృష్ణ చైతన్య, గంటా శ్రీనివాసరావు, దాసరి విజయభాను, నాయకులు అంబటి నాగేంద్ర ప్రసాద్, మద్దాల అప్పారావు, గుడివాడ సీతారామాంజనేయులు, కందులపాటి మురళీ, పులఖండం మధు, కుర్రెళ్ల నారాయణ స్వామి, అయ్యప్ప, గొటికల మురళీ, రామిశెట్టి శ్రీను, కిలపర్తి భాస్కరరావు, నల్ల శ్రీను, జహీర్, నల్ల శంకర్, పెనుమాక లక్ష్మీనారాయణ, కూరపాటి రవి, కాలి రవి, ఎస్.గోవింద్, చెక్కా పుల్లయ్య, ఆల్తి సురేష్ పాల్గొన్నారు.

పేదల గుండెచప్పుడు డాక్టర్ వైఎస్సార్

దెందులూరు: పేదల గుండెచప్పుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా సోమవారం దెందులూరులోని ఆయన కార్యాలయంలో డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆయన ఆశయాలు కొనసాగించడం, అమలు చేయడమే ఆయనకు అర్పించే ఘన నివాళి అన్నారు. ప్రతి ఒక్కరికీ సంపూర్ణ వైద్యం, విద్యాకల్పన, సామాజిక భద్రత, ఆర్థికాభివృద్ధి జరగాలని నిరంతరం కలలు కన్నా గొప్ప మనిషి అని, కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా వైఎస్సార్ ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకుంటారని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీలు పెన్మెత్స శ్రీనివాసరాజు, బత్తుల రత్నకుమారి, సర్పంచ్ రఘు, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, పార్టీ దెందులూరు మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని, నాయకులు గుత్తా ప్రసాద్, తాతా సత్యనారాయణ, చల్లగొళ్ల భూస్వామి, దేవానంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దెందులూరు : బస్టాండ్ సెంటరులో నివాళులర్పిస్తున్న నాయకులు పోకల రాంబాబు, తదితరులు



పెదవేగి : వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, పార్టీ శ్రేణులు



పెదవేగి : దిబ్బగూడెం ప్రధాన కూడలిలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మేకా లక్ష్మణరావు, నాయకులు



దెందులూరు: అప్పనవీడు ఆశాజ్యోతి వికలాంగుల పాఠశాలలో పండ్లు పంపిణీ చేస్తున్న అప్పన ప్రసాద్

- దెందులూరులో వైఎస్ విగ్రహానికి గ్రామ కమిటీ అధ్యక్షుడు పోకల రాంబాబు, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు, నాయకులు తొత్తడి వేదకుమారి కృష్ణ, కొలుసు గణపతిరావు, రవి, రాము, గంటా పండు, గుంపు ఇస్రాయేలు, మురళి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీరామవరంలో నాయకులు కామిరెడ్డి జలజాక్షి, అక్కినేని శ్రీనివాసరావు తదతరులు, ఖండ్రిగ నర్సింహపురంలో నాయకులు మాండ్రు మధుబాబు, గొలిమే హరిబాబు, చిలకా హరీష్, సరిపల్లి మహేష్, కనికెళ్ల పెద్దిరాజు, చిలకా భరత్, ఉండ్రాజవరపు నాగు, గుండు సుధాకర్, చిలకా వెంకటేశ్వరరావు, సరిపల్లి వంశీ, దాసరి సురేష్, భీమడోలు పవన్, అంజి, చిలకా విష్ణు, పోతునూరులో సర్పంచ్ బోదుల స్వరూప్, నాయకులు సున్నా ఆశీర్వాదం, డీఎస్‌పీడీ ప్రసాద్(బజ్జి), డీబీఆర్‌కే చౌదరి, రమేష్, తలారి రామకృష్ణ, బీశెట్టి సూకరాజు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వలిలో నాయకులు కాటి సుధాకర్, సర్పంచ్ ఇంటేటి మధులత ఆధ్వర్యంలో, గోపన్నపాలెంలో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, నాయకులు కొండేటి గంగాధరబాబు, తోట పద్మారావు, మాగంటి కృష్ణమోహన్, వీరంకి సత్యనారాయణ, జోగన్నపాలెంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, నాయకులు పాకలపాటి శ్రీనివాసరావు, నిట్టా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతంపేటలో సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత, నాయకులు నల్లూరి వెంకట్రామయ్య (బాబి), కోటిపల్లి సత్తిరాజు, వర్రె సత్తిబాబు, తీడా శ్రీను, రాజు వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాలాయగూడెంలో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, నాయకులు తోట అచ్చియ్య, అంబటి లక్ష్మణరావు, పెద్దిశెట్టి బసవయ్య, శ్రీధర్, మల్లిక్, రామ్మోహనరావు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదల పక్షపాతి వైఎస్సార్

దెందులూరు: డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పక్షపాతి అని, చరిత్ర ఉన్నంతకాలం ఆయన పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని ఏఎంసీ మాజీ చైర్మన్ అప్పనప్రసాద్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం అప్పనవీడులో ఆశాజ్యోతి మానసిక వికలాంగుల పాఠశాలలో పండ్లు, స్వీట్లు, రొట్టెలను ప్రసాద్ పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి, అభివృద్ధికి, నిరంతరం వైఎస్ పరితపించారని గుర్తుచేశారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు.

వాడవాడలా వైఎస్‌కు ఘన నివాళి

పెదవేగి : దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు పెదవేగి మండలంలో వాడవాడలా నివాళులర్పించారు. పెదవేగిలో ఎంపీపీ తాతా రమ్య కుమార్, తాతా సత్యనారాయణ,, ఇతర నాయకుల ఆధ్వర్యంలో తురాయి చెట్టు సెంటర్‌లో, లక్ష్మీపురం పంచాయతీ దిబ్బగూడెం సెంటర్‌లో ఏఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, చోడిశెట్టి వెంకన్న, మేకా వసంత్‌ల ఆధ్వర్యంలో, జానంపేట పంచాయతీ సమీపంలో ప్రధాన కూడలిలో, విజయరాయి గ్రామ ప్రధాన కూడలిలో వైఎస్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. అల్పాహారం పంపిణీ చేశారు. విజయరాయి సొసైటీ ఆవరణలో పార్టీ సీనియర్ నేతలు వైఎస్ నాటి స్వర్ణయుగాన్ని స్మరించుకున్నారు. ఎంపీటీసీ సభ్యులు గెడ్డం సుజాత ఆధ్వర్యంలో పినకడిమి సెంటర్‌లో, ముందూరులో సర్పంచ్ రాచూరి దేవిబాల, నాయకులు బలుసు శేఖర్‌ల ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

మట్టి విగ్రహాలనే వాడదాం

దెందులూరు: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఈ నెల 7న వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసే వినాయక ప్రతిమలను మాత్రమే అందరూ వాడాలని ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత, ఉండ్రాజవరం గ్రామానికి చెందిన ప్రముఖుడు జరజాపు రంగారావు సోమవారం పేర్కొన్నారు. మట్టి విగ్రహాలు నీటిలో త్వరగా కలిసి పోతాయని, సహజ రంగులు విగ్రహాలు వేయడం వల్ల నీరు కలుషితం కాదని తెలిపారు. నూనె, నెయ్యిలతో వండే వంటకాలను నీటిలో వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు. చవితి మండపాల్లో ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలనే ఏర్పాటు చేయాలని కోరారు.



నారాయణపురం డిగ్రీ కళాశాలను పరిశీలించిన నాక్ కమిటీ

ఉంగుటూరు: నారాయణపురం అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీకళాశాలను సోమవారం నాక్ కమిటీ పరిశీలించింది. కమిటీ చైర్మెన్ డా.అమితాబ్ సక్సేనా(మధ్యప్రదేశ్), మెంబరు డా.ఎస్‌వీఆర్ జోయతి కుమార్ (మిజరోమ్), మెంబరు మీనాక్షి వేకోల్ (మహరాష్ట్ర) కళాశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతిగదులు, లైబ్రరీని, జేకేసీ, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. ప్రతి డిపార్టుమెంటును పరిశీలించి అధ్యాపకులతో మాట్లాడారు. మౌలిక వసతులు, రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులు, పూర్వవిద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఈ కళాశాలలో చదివి ఎందరో ఉన్నత రంగాల్లో స్థిరపడ్డారని, ఈ కళాశాల అభివృద్ధికి సహకరించాలని నాక్ కమిటీకి విజ్ఞప్తి చేశారు. కళాశాల పరిస్థితిని, దాతలసాయంతో ఎలా నిలబెట్టుకువస్తున్నది నాక్ కమిటీకి వివరించారు. ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరావు, ఐక్యు కోఆర్డినేటర్ డా.కొండా రవి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఈపూరి సత్యనారాయణ, సాగిరాజు జానికి రామరాజు, బొమ్మిడ అప్పారావు, గుణ్ణం బుల్లఅబ్బాయి, పులిబంటి రాజేంద్రప్రసాదు, శీతాల సత్యనారాయణ, యెలిశెట్టికిషోర్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపురం కళాశాల ల్యాబ్‌ను పరిశీలిస్తున్న నాక్ కమిటీ సభ్యులు